

# సూర్య


నేటి దినపత్రిక

www.suryaa.com

18 వ వసంతంలోకి



మెదక్


సంగారెడ్డి


సిద్దిపేట


శుక్రవారం 10 జనవరి 2025


## గురుకులాల్లో అడ్మిషన్లకు దరఖాస్తు ఆహ్వానం

### గోడ పత్రిక ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి....రాష్ట్ర ప్రభుత్వ పరిధిలో నడుస్తున్న గిరిజన సంక్షేమ గురుకుల విద్యాలయాల్లో అడ్మిషన్ల కోసం దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పిలుపునిచ్చారు.గురువారం కలెక్టర్ కార్యాలయంలో గిరిజన సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ గోడపత్రికను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లిదండ్రులు విద్యార్థులను గురుకులాల్లో చేర్పించేందుకు ఫిబ్రవరి 1 వరకు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ప్రభుత్వ విద్యాలయాల్లో చేరి ఉన్నత భవిష్యత్తుకు మార్గం సుగమం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్, రీజనల్ కోఆర్డినేటర్ గంగరామ్ నాయక్, జిల్లా కోఆర్డినేటర్ శ్రీనివాస్ రాయ్, కౌడిపల్లి పాఠశాల ప్రిన్సిపల్ ఫణి కుమార్, ఉపాధ్యాయుడు ఉదయ్ పాల్గొన్నారు.

## విద్య వ్యవస్థను బలోపేతం చేసేందుకు ప్రభుత్వం చర్యలు

### :జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్






మిగతా 4లో


## గణతంత్ర దినోత్సవ వేడుకలకు అన్ని ఏర్పాట్లు చేయాలి: జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు





◆ గణతంత్ర దినోత్సవ ఏర్పాట్లపై కలెక్టరేట్లో అధికారులతో కలెక్టర్ సమీక్ష




మిగతా 4లో


## ఏకాగ్రతతో ఏదైనా సాధించగలం :గీతం విద్యార్థులకు ఉద్బోధించిన స్పిక్ మాకే వ్యవస్థాపకుడు డాక్టర్ కిరణ్ సేథ్



పటాన్ చెరు మేజర్ న్యూస్....ఏకాగ్రతతో సాధన చేస్తే ఎటువంటి లక్ష్యాలనైనా సులువుగా సాధించవచ్చునని, మనకు వారసత్వంగా సంక్రమించిన ఉచ్ఛాస, నిశ్వాస పద్ధతులను రోజువారీ, అంతరాయం లేకుండా ఆచరించాలని స్పిక్ మాకే వ్యవస్థాపకుడు, ఐఐటీ ఢిల్లీ పూర్వ ఆచార్యుడు డాక్టర్ కిరణ్ సేథ్ గీతం విద్యార్థులకు ఉద్బోధించారు. డైరెక్టరేట్ ఆఫ్ స్టూడెంట్ లైఫ్ ఆధ్వర్యంలో 'వారసత్వ ప్రతిధ్వనులు'పై గురువారం జ్ఞానోదయ ప్రసంగం చేశారు. ఆధునిక అభ్యాస, పరిశోధనా పద్ధతులను ఏకీకృతం చేస్తూ పూర్వీకులు వారసత్వంగా ఇచ్చిన జ్ఞాన సంపదను అర్థం చేసుకోవడం, విలువైనదిగా భావించడం యొక్కప్రాముఖ్యతను నొక్కి చెప్పారు.పాశ్చాత్య పరిశోధనా పద్ధతుల పట్ల సమతుల్య దృక్పథం ప్రాముఖ్యతను వివరిస్తూ, మన దేశం ప్రపంచానికి అందించే లోతైన వారసత్వాన్ని కూడా గుర్తిస్తూనే, మనం పశ్చిమ దేశాలలోని ఉత్తమైన వాటిని నేర్చుకోవాలని డాక్టర్ కిరణ్ సేథ్ హితవు పలికారు. అనంత కుమార స్వామి జ్ఞానాన్ని ఆధారంగా చేసుకుని, భారతదేశ గొప్ప సాంస్కృతిక వారసత్వం పట్ల ప్రస్తుతం ప్రశంస లేకపోవడంపై విచారం వెలిబుచ్చారు. మన వారసత్వం యొక్క ఔచిత్యాన్ని గురించి ఆలోచించడానికి విద్యార్థులు సమయాన్ని కేటాయించాలని, సాంస్కృతిక మూలాల నుంచి విడిపోవడానికి దారితీసే ఆచారాలపై అప్రమత్తంగా వ్యవహరించాలని కోరారు. ఒత్తిడి, ఆందోళన పెరుగుతున్న ఈ ప్రపంచంలో, డాక్టర్ సేథ్ ఏకాగ్రత, బుద్ధిని పెంపొందించడానికి ఆచరణాత్మక శ్వాస వ్యాయామాలను (ఉచ్ఛాస, నిశ్వాసాలు) సాధన చేయించారు. ఏకాగ్రత సాధనను రోజువారీ ఆచరించే సరళమైన. ప్రభావవంతమైన పద్ధతి అని, నాసికపై దృష్టిని కేంద్రీకరించి యాభై సార్లు గాలిని నెమ్మదిగా పీల్చి, కొద్ది విరామం తరువాత వదలాలని, అలాగే వాయు నాళం ద్వారా నాభి వరకు శ్వాసను పీల్చి, కొద్దిసేపు ఆపి నెమ్మదిగా వదలాలని, చివరగా ఏకగ్రతను రెండు కనుబొమల ఉంచి యాభై సార్లు శ్వాస నెమ్మదిగా, పూర్తి చేతనతో తీసుకుని వదలాలని సూచించారు. ఇలా క్రమం తప్పకుండా చేస్తే, ఏకాగ్రత, స్థిరత్వం పెరిగి అనుకున్నది ఏదైనా సాధించగలని డాక్టర్ కిరణ్ విశ్వాసం వ్యక్తం చేశారు.కళల ద్వారా లోతుగా ప్రభావితమైన ఐన్ స్టీన్, స్వామి వివేకానంద, రామానుజం వంటి విజయవంతమైన వ్యక్తుల ఉదాహరణలను ఉటంకిస్తూ, డాక్టర్ సేథ్ శాస్త్రీయ సంగీతం, అభిజ్ఞా వికాసం మధ్య సమాంతరాలను కూడా చూపించారు. ఈ శ్వాస అభ్యాసాన్ని దేశంలోని ప్రతి విద్యార్థి వద్దకు ఓ ఉద్యమంలా తీసుకెళ్లాలని సూచించారు. శాస్త్రీయ సంగీతం, నృత్యంలో విరివిగా పాల్గొనాలంటూ విద్యార్థులను ప్రోత్సహించారు.స్పిక్ మాకే ఆధ్వర్యంలో ప్రతి ఆదివారం హైదరాబాద్, బంజారాహిల్స్ లోని సప్తపర్ణిలో సాయంత్రం 4 నుంచి 6 వరకు జరిగే కార్యక్రమాలలో పాల్గొనాలని, అలాగే ఐఐటీ హైదరాబాద్ లో నిర్వహించనున్న అంతర్జాతీయ సదస్సులో పాల్గొనేందుకు కూడా పేర్లు నమోదు చేయించుకోవాలని డాక్టర్ కిరణ్ సలహా ఇచ్చారు. తొలుత, గీతం హైదరాబాద్ అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్. రావు, స్కూల్ ఆఫ్ టెక్నాలజీ డైరెక్టర్ వీ.ఆర్. శాస్త్రి తదితరులు డాక్టర్ కిరణ్ సేథ్ ను స్వాగతించి, సత్కరించారు. ఆకట్టుకున్న తోలుబొమ్మలాట: స్పిక్ మాకే సౌజన్యంతో గురువారం నిర్వహించిన 'లెదర్ పప్పెట్రీ థియేటర్' (తోలు బొమ్మలాట) గీతం విద్యార్థులను విశేషంగా ఆకర్షించి, వారిలో నూతనోత్తేజాన్ని నింపింది. ఆంధ్రప్రదేశ్, సత్యసాయి జిల్లా, నిమ్మలకుంటకు చెందిన సింధే హనుమంతరావు నేతృత్వంలోని కళాకారుల బృందం ఈ సాంప్రదాయ ప్రదర్శనను గణేశుని ప్రార్థనతో ఆరంభించి, రామాయణంలోని సుందరకాండను ప్రదర్శించింది. ఈ ఆకర్షణీయమైన ప్రదర్శన ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేసింది.

## ఆర్పిఎల్ లో బిఎంఆర్, సి ఆర్ ఆర్, ఎస్ ఈ కే ల విజయం

రామాయంపేట మేజర్ న్యూస్: రామయంపేట పట్టణంలో జరుగుతున్న ప్రీమియర్ లీగ్ మ్యాచ్ లలో బిఎంఆర్, సి ఆర్ ఆర్, ఎస్ ఈ కె టీములు విజయం సాధించి ప్రతిభను చాటాయి. రామాయంపేట కళాశాల మైదానంలో గురువారం జరిగిన మొదటి మ్యాచ్ లో బిఎంఆర్, జెటి టీంలు పోటీ పడగా బిఎంఆర్ 9 పరుగుల తేడాతో విజయం సాధించింది. రెండవ మ్యాచ్లో పిఎన్ఆర్, సి ఆర్ ఆర్ టీమ్ లు పోటీపడిగా సి ఆర్ ఆర్ ఎనిమిది వికెట్ల




తేడాతో గెలుపొందింది. మూడవ మ్యాచ్ లో ఎస్ ఈ కే , సి ఆర్ఆర్ పోటీ పడగా ఏసీకే 28 పరుగుల భారీ విజయం సాధించింది. మొదటి మ్యాచ్ కు టీయూడబ్ల్యూజే( ఐజేయు)రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డి.జి శ్రీనివాస్ శర్మ చేతుల మీదుగా మెన్ ఆఫ్ ది మ్యాచ్ అందించగా, రెండవ మ్యాచ్ కు టీపీసీసీ



కార్యదర్శి చౌదరి సుప్రభాతారావు, మూడవ మ్యాచ్ కు ఆర్గనైజర్ వెన్నెల కిరణ్ చేతుల మీదుగా మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ లు అందజేశారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే జిల్లా సంయుక్త కార్యదర్శి మర్కు నగేష్, రామాయంపేట ప్రె క్లబ్ జేఏసి అధ్యక్షుడు బసన్నపల్లి మల్లేశం, ముదిరాజు మహాసభ జిల్లా అధ్యక్షులు పుట్టి రాజు, మున్సిపల్ కౌన్సిలర్ లు దేమే యాదగిరి, సుందర్ సింగ్, పార్టీ నాయకులు అల్లాడి వెంకటి, చింతల స్వామి, పోచమ్మల అశ్విని శ్రీనివాస్, డాక్టర్ సతీష్ , నిర్వాహకులు మల్లేష్ బసన్నపల్లి, ఉమా మహేష్, సతీష్, వెన్నెల కిరణ్, ఆర్కే మల్లేశం, సుభాష్ రాథోడ్, తో పాటు పలువురు పాల్గొ న్నారు.

## నేడు బొల్లారం మున్సిపాలిటీ పాలకవర్గ అత్యవసర సమావేశం




జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం మున్సిపాలిటీ పాలకవర్గ సర్వసభ్య అత్యవసర సమావేశాన్ని చైర్ పర్సన్ కొలన్ రోజా బాల్ రెడ్డి అధ్యక్షతన మున్సిపల్ తాత్కాలిక భవనంలోని సమావేశ మందిరంలో నేడు ఉదయం11 గంటలకు నిర్వహించనున్నట్లు మున్సిపల్ కమిషనర్ మంగతాయారు గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.సమావేశానికి కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, ఆయా శాఖల అధికారులు సకాలంలో హాజరు కావాలని కోరారు.

## విద్యార్థుల నైపుణ్యాలను పరిశీలించినా ఎంఈఓ బి.సత్తయ్య



కుకునూరుపల్లి,మేజర్ న్యూస్: విద్యార్థులకు విద్యను అర్థమయ్యే విధంగా బోధించాలని ఎంఈఓ బి. సత్తయ్య అన్నారు. కుకునూరుపల్లి మండల పరిధిలోని ఎల్లాయిగుడా చిన్న కిష్టాపూర్ పాఠశాలలను గురువారం సందర్శించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ,విద్యార్థుల నైపుణ్యాలను పరిశీలించి,పలు సూచనలు చేశారు.పాఠ్యాంశాలు సులభంగా అర్థమయ్యే విధాగా బోధించాలని ఉపాధ్యాయులకు సూచించారు.

## ఎరువుల పురుగు మందుల దుఖాణాలను తనిఖీ : -వ్యవసాయ అధికారి సతీష్

కోహెడ మేజర్ న్యూస్:మండల కేంద్రంలోని పలు ఎరువుల పురుగు మందుల దుఖాణాలను మండల వ్యవసాయ అధికారి సతీష్ తనిఖీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతు ఎరువుల పురుగు మందుల డీలర్లు ఎట్టి పరిస్థితుల్లో కూడా నాసిరకమైనా ఎరువులు పురుగు మందులు అమ్మవద్దనీ డీలర్లకు సూచించారు.అలాగే ఎరువులు పురుగు మందుల నమూనాలను సేకరించి పరీక్ష నిమిత్తం ల్యాబ్కి పంపడం జరుగుతుందన్నారు.పరీక్షల్లో నమునాలు నాసిరకం అని తేలితె ఎరువులు మరియు పురుగు మందుల చట్టం ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు.గడువు ముగిసిన ఎరువులు పురుగు మందులను తొలగించాలని తెలిపారు.మండలంలోని రైతులు కూడా లైసెన్స్ పొందిన డీలర్ వద్ద మాత్రమె ఎరువులు పురుగు మందులు విక్రయించి రశీదు పొందాలని తేలిపారు.ఈ కార్యక్రమంలో ఎరువుల పురుగు మందుల డీలర్లు పాల్గొన్నారు.



## రబీ సీజన్ కి రైతులకు అందుబాటులో ఎరువులు : మండల వ్యవసాయ శాఖ అధికారి రామకృష్ణ

మద్దూర్/మేజర్ న్యూస్: రబి సీజన్ లో రైతులకు సరిపడా ఎరువుల బస్తాలను సిద్ధంగా ఉంచడం జరిగిందని మండల వ్యవసాయ శాఖ అధికారి ఏవో రామకృష్ణ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మద్దూరు మండల పరిధిలోని గ్రామాలలో యాసంగిలో 8530 ఎకరాల్లో వరి సాగు అంచనా వేయడం జరిగిందన్నారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంగం గోదాంలో ఆగ్రోస్ గోదాంలో నిల్వచేసిన ఎరువుల బస్తాలను పరిశీలించారు. ప్రస్తుతం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం గోదాంలో ఆగ్రోస్ రైతు సేవా కేంద్రం మర్మాములలో రైతులకు సరిపడా ఎరువులు అందుబాటులో ఉంచడం జరిగింది అన్నారు. రైతులకు ఎలాంటి ఎరువుల కొరత ఏర్పడకుండా ముందస్తు చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. పిఏసిఎస్ సిబ్బంది వజ్జల ఉపేందర్, ఎర్ర బచ్చల విజేందర్, రైతులు తదితరులు పాల్గొన్నారు.



## టీఎన్జీవో రాష్ట్ర అధ్యక్షులు మారం జగదీశ్వర్ ను కలసిన గ్రామపంచాయతీ కరోబార్లో



కుకునూరుపల్లి, మేజర్ న్యూస్: తెలంగాణ గ్రామ పంచాయతీ ఉద్యోగుల రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో కరీంనగర్ లో టీఎన్జీవో రాష్ట్ర అధ్యక్షులు మారం జగదీశ్వర్ ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువా సత్కరించడం జరిగింది.ఈ సందర్భంగా తెలంగాణ గ్రామ పంచాయతి ఉద్యోగుల సంఘాన్ని టీఎన్జీవోలో విలీనం చేస్తున్నట్టు ప్రకటించడం జరిగింది.అందుకు జగదీశ్వర్ సానుకూలంగా స్పందించి మీ సమస్యలపై ఎప్పుడు మీకు అండగా ఉంటానని హామీ ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు మామిడాల నరసింహులు మరియు రాష్ట్ర ఉపాధ్యక్షులు ర్యాగల లక్ష్మణ్ మరియు రాష్ట్ర సహాయ కార్యదర్శి మేకల శ్రీధర్ యాదవ్, జిల్లా ప్రధాన కార్యదర్శి సంతోష్ కుమార్ జిల్లా కార్యదర్శి ఆర్ రవి గౌడ్ తదితరులు పాల్గొనడం జరిగింది.


## శ్రీ వేంకటేశ్వర స్వామి వైకుంఠ ఏకాదశి మహోత్సవం

### 400 సంవత్సరాలు చరిత్ర గల శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయం

### సుందరంగా ముస్తాబు చేసిన స్వామి వారి ఆలయం



కౌడిపల్లి మేజర్ న్యూస్: మండల పరిధిలోని వెల్మకన్న గ్రామ లోగల శ్రీ వేంకటేశ్వర స్వామి వైకుంఠ ఏకాదశి మహోత్సవం పురస్కరించుకొని భక్తుల దర్శనార్థం శుక్రవారం నాడు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేశారు. వెంకటేశ్వర స్వామి వారిని పుష్య శుద్ధ ఏకాదశి వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఈరోజు ఉదయం 5 గంటల నుండి భక్తులకు ఉత్తర ద్వార దర్శనం ఏర్పాటు చేయడం జరిగింది. భక్తుల కోర్కెలు తీర్చుటకుగాను, శ్రీదేవి, భూదేవి సమేతుడై శ్రీ వెంకటేశ్వర స్వామి వారు 400 సంవత్సరాలకు పూర్వం వెల్మకన్న గ్రామంలో స్వామివారు వెలిశారని ఆలయ కమిటీ తెలియజేశారు. శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని ఉత్తర ద్వార దర్శనం చేసుకుంటే, స్వామి వారి అనుగ్రహం కలిగి అఖండ, ధన, కనక, వస్తు, వాహన వృద్ధి కలిగి మహా పుణ్యం లభించును. దర్శనార్థం వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా అన్ని సౌకర్యాలను కల్పిస్తున్నట్లు ఆలయ కమిటీ తెలిపారు. కావున భక్తులందరు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారిని ఉత్తర ద్వార దర్శనం చేసుకొని అనుగ్రహం పొందవలసిందిగా ఈ సందర్భంగా ఆలయ కమిటీ కోరటం జరిగింది.



# శిఖం భూమి ఆక్రమణలు చేయుట చట్ట ప్రకారం నేరం

### - ధర్మ రెడ్డి చెరువు ఒక ఎకరా 20 గుంటలు కబ్జా

కుకునూరుపల్లి, మేజర్ న్యూస్: కుకునూరుపల్లి మండల పరిధిలోని బొప్పాయిపల్లి గ్రామంలో ధర్మారెడ్డి చెరువు సర్వే నెంబర్ 402 పై ప్రజావాణిలో ఇచ్చిన దరఖాస్తు పై మండల సర్వేయర్ గిర్ధవార్ ఇరిగేషన్ ఏఈ లు సంయుక్తంగా సర్వే గురువారం నిర్వహించడం జరిగింది.ధర్మారెడ్డి చెరువు సర్వే నెంబర్ 402 యొక్క హద్దులు గ్రామస్తుల సమక్షంలో హద్దులు నిర్ధారించడం జరిగింది.చెరువు శిఖం భూమి ఆక్రమణలు చేయుట చట్ట ప్రకారం నేరం,సుమారు1.20 గుంటలు కబ్జా గురైందని అధికారులు తెలిపారు. శిఖం భూములు చెరువుల రక్షణకు రైతులు గ్రామ ప్రజలు



ముందుకు వచ్చారు.

# విద్యార్థులు చెడు వేసనాలకు బానిస కాకూడదు

## కళాశాల ప్రిన్సిపాల్ ప్రసాద్ నాయుడు

కొండపాక మేజర్ న్యూస్: విద్యార్థులు తమ తల్లిదండ్రుల ఆశలను నిరాశ చేయకుండా చెడు వ్యసనాలకు బానిస కాకుండా మంచి క్రమశిక్షణతో చదవాలని కొండపాక ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ హరి ప్రసాద్ నాయుడు అన్నారు గురువారం కళాశాల ఆవరణలో నిర్వహించిన హార్ట్ ఫుల్ నెస్ కార్యక్రమానికి పాల్గొని ఆయన మాట్లాడారు విద్యార్థులు క్రమం తప్పకుండా కళాశాలకు వచ్చి ఉపాధ్యాయులు బోధించిన పాఠాలను నేర్చుకుని మంచి ఫలితాలను సాధించాలని విద్యార్థులకు సూచించారు విద్యార్థులు చదువుతోపాటు క్రీడలో శ్రద్ధ వహించాలని చదువును అశ్రద్ధ చేయకుండా ఉన్నత విద్యను పొందాలని ఆయన పేర్కొన్నారు నేడు విద్యార్థులు చదువును అశ్రద్ధ చేస్తూ అనేక రకాల చెడు వ్యసనాలకు బానిసలై సెల్ ఫోన్లు ఆన్లైన్ గేమ్స్ మత్తు పదార్థాలు గంజాయి డాగ్స్ వంటి చెడు అలవాట్లకు బానిసలుగా తయారై వారి జీవితాన్ని వారే నాశనం చేసుకుంటున్నారని ఆయన అన్నారు చిన్న వయసులోనే ప్రేమ పేరుతో అగత్యాలకు పాల్పడడం మద్యం తాగుడుకు అలవాటు పడి తల్లిదండ్రులపైనే దాడులు చేయడం మందరిస్తే ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఇలాంటివి విద్యార్థులు వారి ధరిని చేరకుండా తల్లిదండ్రుల కడుపుకోత మిగిల్చడం జరుగుతుందని అన్నారు పరీక్షల సమయంలో మానసిక పత్రిక గురికాకుండా ఉండాలంటే ఉపాధ్యాయులు చెప్పినటువంటి




యోగా ధ్యానము క్రీడలు పాఠ్యాలను క్రమం పద్ధతిలో చదువుకొని సమయపాలన పాటిస్తూ సమయస్ఫూర్తితో ఏ సమస్యలైనా ఒత్తిడికి గురి కాకుండా ఎదుర్కొనడానికి ధైర్యం ఉంటుందని అన్నారు ఇంటర్మీడియట్ బోర్డ్ ఏర్పాటుచేసిన బృందం లి మానస్ టోల్ ఫ్రీ నెంబర్ 1 4 4 1 6 ఫోన్ చేస్తే మీ సమస్యకు పరిష్కారం మార్గాన్ని చూపిస్తుందని ఆయన పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ అమరేందర్ రెడ్డి సీనియర్ అజ్ఞాపకులు శ్రీనివాస్ శశిధర్ రెడ్డి శ్రీ లీల వెంకన్న అనిత సత్యనారాయణ శివప్రసాద్ పద్మ విద్యార్థులు పాల్గొన్నారు.

# కుకునూరుపల్లి బిజెపి మండల అధ్యక్షుడుగా అనుముల సంపత్ రెడ్డి



కుకునూరుపల్లి,మేజర్ న్యూస్: భారతీయ జనతా పార్టీ సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు మోహన్ రెడ్డి రెండవసారి కుకునూరు పల్లి మండల బిజెపి అధ్యక్షుడిగా అనుముల సంపత్ రెడ్డిని నియమిస్తూ గురువారం నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సంపత్ రెడ్డి మాట్లాడుతూ. రెండు సారి కుకునూరుపల్లి మండల బిజెపి అధ్యక్షులు నియమించడం సంతోషంగా ఉందన్నారు. ముందుండి పార్టీని బలంపేతం చేస్తూ బిజెపి కార్యకర్తలతో సమర్థవంతంగా పనిచేస్తానని తెలిపారు. కుకునూరుపల్లి మండల బిజెపి పార్టీకి రెండవసారి అధ్యక్షుడుగా నియమించడం పట్ల ఎంపీ రఘునందన్ రావుకు జిల్లా అధ్యక్షుడు మోహన్ రెడ్డి మండల బిజెపి నాయకులకు కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు.

# బ్రిడ్జి పలు ప్రారంభించిన నర్సారెడ్డి



కొండపాక మేజర్ న్యూస్: మండల పరిధిలోని ధర్మకపల్లి గ్రామంలో గత కొన్ని సంవత్సరాల నుండి రైతులు తమ వ్యవసాయ భావన వద్దకు వెళ్లాలంటే ఎన్నో ఇబ్బందులు పడే వారిని రైతుల కోరిక మేరకు గురువారం వారి భావులకు వెళ్లే దారికి బ్రిడ్జి నిర్మాణం పనులు సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి ప్రారంభించారు గత ప్రభుత్వాలు రైతుల సమస్యలను పట్టించుకున్న పాపాన పోలేదని అందుకే వారికి పోయిన ఎన్నికల్లో గట్టిగురపాటలు చెప్పారని ఆయన అన్నారు రైతులను పట్టించుకోని ఏ ప్రభుత్వాన్ని అయినా వారి ఓటు ఆయుధం ద్వారా బుద్ధి చెబుతారని ఆయన పేర్కొన్నారు అనంతరం దుద్దెడ గ్రామంలో భూములు కోల్పోయిన రైతులకు ఇండ్ల తలల పట్టాలను తహసిల్దార్ కార్యాలయంలో రైతులకు పట్టాలను నరసారెడ్డి చేతుల మీదుగా అందజేశారు ఈ కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ చిట్టి దేవేందర్ రెడ్డి కొండపాక మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వాసవి లింగారావు మాజీ ఎంపీపీ మంచాల అనసూయ రాముడు వెంకటేశం గజ్వేల్ సుదర్శన్ పిఎసిఎస్ డైరెక్టర్ సురేందర్రావు దుద్దెడ మాజీ సర్పంచ్ మహాదేవ్ మల్లేశం చిరంజీవి మల్లేశం భాస్కర్ అంజయ్య బాబు రమేష్ మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మంచాల శ్రీనివాస్ ఆరెపల్లి శ్రీనివాస్ తొక్క యాదయ్య కిష్టయ్య సురేందర్ గంగాధర్ రాజు నరేందర్ భూమ్ రెడ్డి వివిధ గ్రామాల రైతులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సంక్షేమానికి కేరాఫ్ అడ్రస్ కాంగ్రెస్

## కాంగ్రెస్ నాయకులు గౌరీ రెడ్డి శ్రీధర్ రెడ్డి



కొండాపూర్ మేజర్ న్యూస్ : వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి చేసిన ఘనత రైతులకు రుణమాఫీ చేసిన చరిత్ర కేవలం కాంగ్రెస్ పార్టీ దేనిని కాంగ్రెస్ జిల్లా నాయకులు గౌరీ రెడ్డి శ్రీధర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాడు డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు వ్యవసాయానికి ఉచిత విద్యుత్ తో పాటు రుణమాఫీ చేసిన ఘనత నేడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏకకాలంలో 2 లక్షల రుణమాఫీ చేయడం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని కాంగ్రెస్ ప్రభుత్వంలోని అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని రాజీవ్ ఆరోగ్యశ్రీ. ఫీజు రియంబర్స్మెంట్. పెన్షన్ల పెంపు. 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్. గ్యాస్ సిలిండర్ పై 500 సబ్సిడీ. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం. గ్రూప్ వన్ కాంపిటీటివ్ ఎగ్జామ్ ప్రిపరేషన్కు విద్యార్థులకు చదువుకోవడానికి లక్ష రూపాయలు 26 నుండి రైతు భరోసా 12, 000 ఎకరానికి రెండు పంటలు కలిపి ప్రభుత్వం అందిస్తుందన్నారు రైతు సంక్షేమం కోసం పేదవారి అభివృద్ధి కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని తెలిపారు.

# ఫిజికల్ డైరెక్టర్ పై కఠిన చర్యలు తీసుకోవాలి

## తెలంగాణ దళిత బహుజన శక్తి జిల్లా అధ్యక్షుడు డబ్బేట కృష్ణ

కుకునూరుపల్లి,మేజర్ న్యూస్: స్టడీ అవర్స్ కు ఆలస్యంగా వచ్చారని విద్యార్థులను చితకబాదిన ఫిజికల్ డైరెక్టర్ పై కఠిన చర్యలు టీడీబిఎస్ జిల్లా అధ్యక్షుడు డబ్బేట కృష్ణ పేర్కొన్నారు.గురువారం పలువురి నాయకులతో కలిసి కుకునూరు పల్లి మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ.కొండపాక మండలం దుద్దెడ గ్రామంలో సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో మంగళవారం విద్యార్థులను స్టడీ అవర్స్ కు ఆలస్యంగా వచ్చారని విద్యార్థుల పై కఠినంగా వ్యవహరించిన తిరు పట్ల తీవ్రంగా ఖండించారు. ఫిజికల్ డైరెక్టర్ వాసు విద్యార్థులపై ప్రతాపం చూపించాడు.కర్రతో ఇష్టం వచ్చినట్టు వారిని చితకబాదాడనీ పిల్లలకి చదువు చెప్పాల్సిన ఉపాధ్యాయులు వారి శరీరాలపై గాయాలు పరుస్తూ వారిని ఇబ్బందికి గురయ్యారు. పిడి పై కఠిన చర్యలు




తీసుకోవాలని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో టిజిపిఏ జిల్లా అధ్యక్షులు తాడెం దశరథం, కుమారస్వామి రాజు లింగం తదితరులు పాల్గొన్నారు.

# నేటి యువత ఆలోచన అభినందనీయం

## మాజీ జడ్పిటిసి కొలన్ బాల్ రెడ్డి



జిన్నారం మేజర్ న్యూస్:నేటి యువత ఆలోచన అభినందనీయమని మాజీ జడ్పిటిసి బాల్ రెడ్డి అన్నారు.గురువారం బొల్లారం మున్సిపాలిటీ పరిధిలోని శ్రీరామ్ నగర్ కాలనీకి చెందిన వినయ్ ఏర్పాటుచేసిన కార్ సర్వీస్ సెంటర్ ను మాజీ జడ్పిటిసి బాల్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. యువత ఉపాధి అవకాశాల వైపు ముందడుగు వేయడం అభినందనీయమన్నారు.ఈ సందర్భంగా వినయ్ ను అభినందిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథులను నాయకులను నిర్వాహకులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు బీరప్ప యాదవ్, శ్రీకాంత్ యాదవ్, స్థానికులు గోవింద, గోస్, సురేష్ కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులను అడ్డుకున్నారని అధికారులకు ఫిర్యాదు

జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం మున్సిపల్ పరిధిలోని 11వ వార్డు బీరప్ప బస్తీలో కొనసాగుతున్న అభివృద్ధి పనులను స్థానికులు అడ్డుకోవడం పై మాజీ వార్డు సభ్యురాలు శారద, శ్రీనివాస్ రాజు కాలనీ వాసులతో కలిసి మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు చేశారు.ఈ మేరకు మున్సిపల్ ఆర్వో నర్సింలు కు వినతి పత్రాన్ని అందజేశారు.అనంతరం ఆమె మాట్లాడుతూ... నిర్మాణంలో ఉన్న రోడ్డు పనులను ఆపడం సరికాదన్నారు. కాలనీ అభివృద్ధికి ప్రతి ఒక్కరు సహకరించాలని అలాకాకుండా పనులను నిలిపివేస్తే అభివృద్ధి కుంటుపడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు.ఈ మేరకు సమస్య కమిషనర్ దృష్టికి వెళ్లగా... కమిషనర్ మంగతాయారు స్పందిస్తూ.. కౌన్సిల్లో చర్చించి తీర్మానించిన అభివృద్ధి పనులను పూర్తి చేసిన పిదప స్థానికులు లేవనెత్తిన సమస్యలను పరిష్కరిస్తామని



భరోసా కల్పించారు. సంయమనం పాటించి కాలనీ అభివృద్ధికి కలసి రావాలని సూచించారు. ప్రజా సమస్యల పరిష్కార చర్యలను అడ్డుకోకూడదని అడ్డుకుంటే కఠిన చర్యలు తప్పవని హితవు పలికారు. కార్యక్రమంలో బీరప్ప బస్తీ మహిళలు, స్థానికులు, శ్రీనివాస్ రాజు,రమేష్, రాజు,ఇమ్రాన్, పాల్గొన్నారు.

## విద్య వ్యవస్థను బలోపేతం చేసేందుకు ప్రభుత్వం చర్యలు :జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



పాపన్నపేట మేజర్ న్యూస్: విద్యా వ్యవస్థను బలోపేతం చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని జిల్లా కలెక్టర్ రాహుల్రాజ్ తెలిపారు. మండల పరిధిలోని చికోడు జిల్లా పరిషత్ హై స్కూల్ మరియు షెడ్యూల కులాల బాలుర వసతి గృహాన్ని సందర్శించారు. ముందుగా విద్యార్థుల భోజనశాలను, స్టోర్ రూమ్ ను పరిశీలించారు. మెను తీరును హై స్కూల్ ప్రధానోపాధ్యాయు లను అడిగి తెలుసుకున్నారు. అనంతరం తరగతి గదిలో



కలెక్టర్ టీచర్ గా మారి పాఠాలు బోధించి ప్రశ్నలతో విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్య వ్యవస్థను బలోపేతం చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకొంటున్నదని, అందులో భాగంగానే మెనూ సమర్ధవంతంగా అమలు చేసున్నామని తెలిపారు. విద్యార్థులు ఉన్నత చదువులు చదివి రాబోయే తరానికి ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట చీకోడు జిల్లా పరిషత్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు, సంబంధిత ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## గణతంత్ర దినోత్సవ వేడుకలకు అన్ని ఏర్పాట్లు చేయాలి: జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు

### గణతంత్ర దినోత్సవ ఏర్పాట్లపై కలెక్టరేట్లో అధికారులతో కలెక్టర్ సమీక్ష

సంగారెడ్డి , మేజర్ న్యూస్ ప్రతినిధి:- గణతంత్ర దినోత్సవం సందర్భంగా అన్ని రకాల ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టర్ క్రాంతి వల్లూరు అధ్యక్షతన జనవరి 26, గణతంత్ర దినోత్సవ కార్యక్రమాల ఏర్పాట్లపై ఇంటిగ్రేటెడ్ కలెక్టరేట్ కాంప్లెక్స్ సమావేశ మందిరం లో అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్, మాధురి ల తో కలిసి వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వగించారు. ఈ సందర్భంగా కలెక్టర్ అధికారుల నిర్దేశించి మాట్లాడారు . గణతంత్ర దినోత్సవ వేడుకలకు సంబంధించిన వేదికను తగిన శ్రద్ధతో ఏర్పాటు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. గణతంత్ర దినోత్సవానికి అనువుగా జరిగే పరేడ్ ప్రదర్శనకు అన్ని శాఖల నుంచి సమన్వయం చేసుకొని వేడుకలలో ఇలాంటి లోటుపాట్లు లేకుండా ఏర్పాట్లు చేయాలన్నారు. జిల్లాలో సురక్షితమైన



వాతావరణం లో గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించేందుకు కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టాలని పోలీసు శాఖకు సూచించారు. పోలీసు శాఖ, ఎన్సీసీ, స్కౌట్స్ అండ్ గైడ్స్,జాతీయ భావాలు, దేశభక్తి గేయలతో విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకర్షణీయంగా ఉండేలా ప్రణాళికలు




సిద్ధం చేయాలని ఆయా శాఖల అధికారులకు సూచించారు. గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఒక్కసారి వాడి పారేసే ప్లాస్టిక్ ను నిషేధించాలన్నారు. ఈ కార్యక్రమం జరిగే ప్రదేశాల్లో స్వచ్ఛభారత్ కార్యక్రమం కింద శుభ్రత పనులను పూర్తి చేయాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. ప్రత్యేకంగా వేదిక వద్దకు వచ్చే మార్గాలను పరిశుభ్రంగా ఉంచడం తాగునీటి సౌకర్యం కల్పించడం వంటి పనులపై దృష్టి పెట్టాలన్నారు.దేశభక్తి గేయలతోవిద్యార్థులు, యువతతో సాంస్కృతిక ప్రదర్శనల ఏర్పాట్లు చేయాలని విద్యాశాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. వివిధ శాఖల ద్వారా జరుగుతున్న అభివృద్ధి పనులను తెలిపే శకటాల ప్రదర్శనలతో గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలన్నారు. వివిధ విద్యాసంస్థల నుంచి మంచి ప్రదర్శనల్ని ఎంపిక చేయడం, అవార్డుల ద్వారా విద్యార్థులను ప్రోత్సహించడం పట్ల స్పష్టమైన మార్గదర్శకాలు ఇచ్చారు. గణతంత్ర దినోత్సవానికి ముఖ్య అతిథిగా రాజకీయ ప్రముఖులు, పదవీ విరమణ పొందిన ఉద్యోగులు, సంఘ సేవకులను ఆహ్వానించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని సూచించారు. ప్రతి శాఖ తన పనిని సమయానికి పూర్తి చేసి, నిర్దేశిత సమయానికి అన్ని ఏర్పాట్లను పూర్తిచేయాలని ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో డి ఆర్ ఓ పద్మజ రాణి , పోలీస్ శాఖ అధికారులు, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పనులలో అక్రమాలు

● సామాజిక తనిఖీల్లో వెలిక్కి వచ్చిన అక్రమాలు ● రికవరీకి ఆదేశించిన అధికారులు




మద్దూర్/మేజర్ న్యూస్ : మద్దూర్ మండలంలోని 23 గ్రామపంచాయతీ లలో 01-04-2023 సంవత్సరం నుండి 31-03-2024 సంవత్సరం వరకు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో జరిగిన రూ. 9.60 కోట్లతో చేసిన 11 22 పనులకు తనిఖీ నిర్వహించారు. గురువారం మద్దూరు మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన సామాజిక తనిఖీ ప్రజావేదికలో ఉపాధి హామీలో లక్షలాది రూపాయలు అక్రమాలు జరిగినట్లు తనిఖీ బృందం వెల్లడించేది. ముఖ్యంగా పని జరగకపోయినా పని జరిగినట్లు రికార్డులలో పొందుపరచడం మస్టర్లలో సంతకాలు లేకుండా చెల్లింపులు చేయడం తక్కువ పనికి ఎక్కువ వేతనాలు చెల్లింపులు జరిగినట్లు తనిఖీ బృందం నిర్ధారించారు. పని ప్రదేశంలో కనీస సౌకర్యాలు ఏర్పాటు చేయకపోవడం జాబ్ కార్డులు అప్డేట్ చేయకపోవడం కూలీలకు పేస్లిప్ లు అందజేయకపోవడం ఏడు రకాల రిజిస్టార్లను నిర్వహించకపోవడంపై వీఆర్పీలు ప్రజా వేదికలో నివేదించారు. ఉపాధి హామీ పథకంలో జరిగిన పని వివరాలు పారదర్శకంగా ఉండాలని ఉద్దేశంతో పని ప్రదేశంలో పని వివరాలను నేమ్ బోర్డులలో పొందుపరిచి పని ప్రదేశంలో బోర్డులను ఏర్పాటు చేయాలని ఉపాధి హామీ చట్టంలో స్పష్టంగా పేర్కొన్నప్పటికీ అదేమీ తమకు పట్టనట్టుగా ఉపాధి హామీ అధికారులు నిర్లక్ష్యం వహించిన దుస్థితి ఏర్పడింది. నేమ్ బోర్డులు ఏర్పాటు చేయకుండా సుమారుగా 45,500 రూపాయలు చెల్లింపులు జరిగినట్లు ప్రాథమికంగా అధికారులు అంచనాకు రావడం జరిగింది. ఓకే కుటుంబంలో భార్యాభర్తలకు వేరువేరుగా రెండు జాబ్ కార్డులు ఇచ్చారని ప్రజా వేదికలో వీఆర్పీలు వెల్లడించారు. అక్రమాలకు పాల్పడిన అధికారులపై చర్యలు తీసుకుంటూ రికవరికి ఆదేశించినట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఆర్డీవో బాలకృష్ణ, ఏపీడి శ్రీనివాస్ గౌడ్, ఎంపీడీవో రామ్మోహన్, క్యా సి సంతోష్, పి ఆర్ ఏ ఈ వినయ్ కుమార్, ఈసీ పరశు రాములు.

## ఇస్నాపూర్ మత్స్యకారుల సమస్యల పరిష్కారానికి కృషి ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



పటాన్ చెరు మేజర్ న్యూస్.....పటాన్ చెరు మండలం ఇస్నాపూర్ గ్రామ పరిధిలోని మత్స్యకారుల సంక్షేమానికి సంపూర్ణ సహకారం అందించడంతో పాటు, మత్స్యకారుల సొసైటీలో నూతన సభ్యత్వానికి కృషి చేస్తున్నామని శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. గురువారం పటాన్ చెరు పట్టణంలోని ఎంఎల్ఏ క్యాంపు కార్యాలయంలో ఇస్నాపూర్ మత్స్యకార సహకార సంఘం, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్, ఇరిగేషన్ అధికారులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఇస్నాపూర్ గ్రామ పరిధిలోని వివిధ చెరువుల పరిధిలోగల మత్స్యకార సహకార సంఘంలో నూతన సభ్యత్వం అందించడం గ్రామానికి చెందిన ముదిరాజ్ సంఘం సభ్యులు ఎమ్మెల్యే జిఎంఆర్ దృష్టికి తీసుకువచ్చారు. గ్రామ పరిధిలోని పెద్ద చెరువు చేప పిల్లల పెంపకానికి అనువుగా లేదని సంబంధిత కాలుష్య నియంత్రణ బోర్డు అధికారులు నివేదిక ఇవ్వడం మూలంగా, చేప పిల్లలు పంపిణీ చేయడం మత్స్యశాఖ జిల్లా అధికారి నరసింహారావు ఎమ్మెల్యే జిఎంఆర్ కి తెలిపారు. ఇందుకు స్పందించిన ఎమ్మెల్యే జిఎంఆర్.. చేపల పెంపకం పైన పూర్తిగా ఆధారపడి జీవనం కొనసాగిస్తున్న ముదిరాజ్ సంఘం సభ్యులు ఆర్థికంగా నష్టపోతారని, పెద్ద చెరువు కాలుష్యంపై సమగ్ర నివేదిక అందించాలని పిసిబి అధికారి గీతను ఆదేశించారు. పెద్ద చెరువుకు సంబంధం లేకుండా అర్హులైన ప్రతి ఒక్కరికి సభ్యత్వం అందించాలని అధికారులను ఆదేశించారు. పిసిబి నివేదిక అనంతరం పెద్ద చెరువు పరిధిలోని పరిశ్రమల ద్వారా మత్స్యకారులందరికీ ప్రతి ఏటా నష్టపరిహారం అందించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అనంతరం రామచంద్రాపురం రాయసముద్రం చెరువు పరిధిలోని మత్స్యకార సహకార సంఘం సభ్యులతో సమావేశం అయ్యారు. ఈ సమావేశంలో ఇరిగేషన్ డి ఈ రామ స్వామి, ఇస్నాపూర్ ముదిరాజ్ సంఘం అధ్యక్షులు రాఘవేందర్, వైస్ ప్రెసిడెంట్ గోపాల్, సలహాదారులు పెంటయ్య, నర్సింలు, రవీందర్, రామచంద్రాపురం ముదిరాజ్ సంఘం సభ్యులు శ్రీశైలం, రాములు, వెంకట్, గాంధీ శ్రీను, పెద్ద రాజు, టెంట్ హౌస్ శ్రీను, ఉమ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సత్యనారాయణ వ్రతం

### శ్రీశ్రీశ్రీ మాధవానంద సరస్వతి స్వాములవారి పాదపూజ



కొల్చారం మేజర్ న్యూస్: మెదక్ జిల్లా కొల్చారం లో ఆధ్యాత్మిక కార్యక్రమంలో కొల్చారం జూలకంటి సంధ్యా సంగమేశ్వర్ ఆర్టీసీ బిజెపి మండల సీనియర్ నాయకులు కొల్చారంలో తన నివాసంలోని గురువారం నిర్వహించిన సత్యనారాయణ వ్రతం తో పాటు రంగంపేట పీఠాధిపతులు శ్రీ శ్రీ శ్రీ మాధవానంద సరస్వతి వారి పాదపూజ నిర్వహించి అనంతరం తీర్థ ప్రసాదాలు స్వీకరించారు ఈ కార్యక్రమంలో కొల్చారం గ్రామ ప్రజలతో పాటు జూలకంటి సంధ్య సంగమేశ్వర్ వారి బంధువులు మిత్రులు భారీ ఎత్తున ఈ పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు అనంతరం అన్నదాన వితరణలో పాల్గొని శ్రీ శ్రీ మాధవానంద సరస్వతి స్వాములవారి ఆశీర్వాదాలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ఎస్ సీనియర్ నాయకులు ముత్యం ప్రవీణ్ కుమార్ కొల్చారం మాజీ తాజా సర్పంచ్ కరెంట్ రాజా గౌడ్. చెన్నయ్య. కొల్చారం గ్రామ కారోబార్ పట్ల ప్రభాకర్. కాంగ్రెస్ సీనియర్ నాయకులు దేవన్నగారు శేఖర్. మండల కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ మహేశ్వర్ రెడ్డి. బిజెపి నాయకులు చింతల యాదగిరి. తమ్మలి సంతోష్ . బి ఆర్ఎస్ నాయకులు పట్లూరి నర్సింలు. పాంద్ర వెంకటేశం శ్రీనివాస్. మరియు వడ్ల శ్రీనివాస్ వడ్ల శివకుమార్ ముత్యం అనిల్. శివకుమార్ గౌడ్ అశోక్ గౌడ్ వనమాల శ్రీధర్ అనిల్. సంగమేశ్వర్. రాగళ్ల ప్రేమ్ కుమార్ నర్సింలు. మరియు మిత్ర బృందం ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ధరణి లో పెండింగ్ దరఖాస్తుల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలి

## : జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు




సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి... కలెక్టరేట్ సమావేశంలో మందిరంలో రెవెన్యూ అధికారులతో జిల్లాకలెక్టర్ క్రాంతి వల్లూరుగురువారం నాడు సమీక్ష సమావేశం నిర్వహించారు ధరణి దరఖాస్తుల పరిష్కారానికి తహసీల్దార్లు క్షేత్రస్థాయిలో పర్యటించాలని అన్నారు . ధరణికి సంబంధించిన అన్ని దరఖాస్తులను క్లియరెన్స్ చేయాలని అన్నారు. అన్ని మాడ్యుల్స్ లో దాఖలైన ధరణి దరఖాస్తులను పెండింగ్ ఉంచకుండా వెంటనే పరిష్కరించేందుకు చొరవ చూపాలి అన్నారు. ధరణి దరఖాస్తుల పరిశీలన ప్రక్రియను వేగవంతం చేయాలని కోరారు.రెవెన్యూ అధికారులతో పాటు, మీసేవ సంబంధిచిన ఆన్లైన్ సమస్యలపై ఇ డి ఏం ఉదయ్ ను కూడా వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇప్పటివరకు పరిష్కరించిన దరఖాస్తుల వివరాలు , పెండింగ్ వివరాలు ఆరా తీశారు. పెండింగ్ ఉన్న దరఖాస్తులను వేగవంతంగా పరిష్కరించేందుకు ప్రణాళిక బద్ధంగా కృషి చేయాలని అధికారులకు సూచించారు. సక్సేషన్, పెండింగ్ మ్యూ టేషన్ వంటి దరఖాస్తులను అవసరమైన రికార్డులు క్షుణ్ణంగా పరిశీలించి వెంటనే పరిష్కరించాలని, డేటా కరెక్షన్ దరఖాస్తులను క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టిన తర్వాతే పరిష్కరించాలని అన్నారు. కుల ,ఆదాయ ధ్రువీకరణ పత్రాలు జారీ చేయడం అలసత్వం వహించకుండా నిర్ణీత రోజులలో ఇవ్వాలి . కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పెండింగులో లేకుండా పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మాధురి , ఆర్డీఓలు ,తహసీల్దార్లు , కలెక్టరేట్ సెక్షన్ అధికారులు పాల్గొన్నారు.



# విద్య వ్యవస్థను బలోపేతం చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది

## : జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు





మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి... క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా జిల్లా కలెక్టర్ గురువారం నాడు పాపన్నపేట మండలం చికోడు జిల్లా పరిషత్ హై స్కూల్ మరియు షెడ్యూల కులాల బాలుర వసతి గృహాన్ని సందర్శించారు. ముందుగా విద్యార్థుల భోజనశాలను, స్టోర్ రూమ్ను పరిశీలించారు మెనూ అమలు తీరును హై స్కూల్ ప్రధానోపాధ్యాయు లను అడిగి తెలుసుకున్నారు. అనంతరం తరగతి గదిలో కలెక్టర్ టీచర్ గా మారి పాఠాలు బోధించి ప్రశ్నలతో విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్య వ్యవస్థను బలోపేతం చేసేందుకు



ప్రభుత్వం చర్యలు తీసుకొంటున్నదని, అందులో భాగంగానే మెనూ సమ-ర్థవంతంగా అమలు చేసున్నామని తెలిపారు విద్యార్థులు ఉన్నత చదువులు చదివి రాబోయే తరానికి ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట చీకోడు జిల్లా పరిషత్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు, సంబంధిత ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# కార్మికుల భద్రతకు అత్యంత ప్రాముఖ్యత ఇవ్వాలి: జిల్లా కల్లెక్టర్ క్రాంతి వల్లూరు

సంగారెడ్డి ,మేజర్ న్యూస్ ప్రతినిధి:- పరిశ్రమలకు అనుమతులు ఇచ్చే ముందు, సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలనలు జరిపి సర్వే రిపోర్టును సమర్పించాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అన్నారు. గురువారం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో టీజీ ఐపాస్ పై సమీక్ష సమావేశంనిర్వహించారు. వివిధ పరిశ్రమల అనుమతుల ప్రక్రియ అంశాలపై జిల్లా పరిశ్రమల శాఖ ,రెవెన్యూ శాఖ, వివిధ శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు సమీక్షించారు. ఈ సందర్భముగా కలెక్టర్ మాట్లాడుతూ అధికారులు పరిశ్రమల లో కార్మికుల భద్రతకు అత్యంత ప్రాముఖ్యత ఇవ్వాలని, కార్మికుల శ్రేయస్సును దృష్టిలో పెట్టుకుని ప్రత్యేక తనిఖీలు నిర్వహించాలని సూచించారు. పరిశ్రమలలో ప్రమాదాలనివారణకు తరుచు తనిఖీలు నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి నెలా సమావేశానికి ముందు, చెక్లిస్ట్ను సమర్పించాలని సూచించారు. పరిశ్రమల అనుమతుల కోసం దరఖాస్తులు ఆన్లైన్లో అందుబాటులోకి వచ్చిన వెంటనే సంబంధిత





అధికారులకు ఫార్వర్డ్ చేయాలని స్పష్టం చేశారు. పరిశ్రమల శాఖ, అధికారులు 9 పరిశ్రమలకు సంబంధించిన కూల్ ఎథనాల్ ముడి పదార్థాల కేటాయింపుపై పరిశ్రమల శాఖ అధికారులు వివరణ ఇచ్చారు. హెచ్ఎండిఏ -10 అప్లికేషన్స్, రెవెన్యూ 9 అప్లికేషన్లు , ఫ్యాక్టరీస్ డిపార్ట్మెంట్ - 01 అప్లికేషన్ హెచ్ ఎం డబ్ల్యు ఎస్ ఎస్ బి - 02, ఈ సమావేశంలో ఈ క్రింది శాఖలకు సంబంధించిన పెండింగ్ అప్లికేషన్స్ ఆమోదించబడినవని తెలిపారు . ఈ సమావేశంలో పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ తుల్జా నాయక్, ఆర్డిఓ రవీందర్ రెడ్డి, జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి అఖిలేష్ రెడ్డి, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# తూప్రాన్ పెద్ద చెరువులో గుర్రపు డెక్క తొలగింపు

## : మున్సిపల్ చైర్పర్సన్ మామిళ్ల జ్యోతి కృష్ణ



తూప్రాన్ మేజర్ న్యూస్ : తూప్రాన్ మున్సిపాలిటీ పరిధిలోని పెద్ద చెరువులో గత రెండు సంవత్సరాల నుండి గుర్రపు డెక్క పూర్తిగా పెద్ద చెరువులో నీళ్లు కనిపియ్యకుండా పూర్తిగా తయారైన పెద్ద చెరువును ప్రజల అవసరాల కోసం మరియు నీటి కాలుష్యాన్ని పెంచడమే కాకుండా నీటిలో పెరిగే సమస్య జీవరాశికి పెనుమప్పుగా ఉన్నందున ప్రజల ఫిర్యాదు మేరకు పలుమార్లు పత్రికల్లో రావడమే కాక విషయాన్ని మున్సిపల్ చైర్ పర్సన్ ప్రత్యేక దృష్టి సాధించి పన్ను చేపట్టారు,పురపాలక సంఘానికి తలమానికగా ఉన్నటువంటి తూప్రాన్ పెద్ద చెరువులో గుర్రపు డెక్క వేపుగా పెరిగి నీటి కాలుష్యాన్ని పెంచడమే కాకుండా. నీటిలో పెరిగే సమస్త జీవరాశికి పెనుముప్పుగా ఉన్నందున. ప్రజల ఫిర్యాదు మేరకు వెంటనే స్పందించి తూప్రాన్ ప్రత్యేక చొరవతో. గుర్రపు డెక్కన్ చెరువులో నుంచి తీయించడం చేయించడం జరిగిందని ఆయన పేర్కొన్నారు, కార్యక్రమంలో కౌన్సిలర్ పల్లెర్ల జ్యోతి రవీందర్ గుప్తా, మత్స్యశాఖ నాయకులు మున్సిపల్ సిబ్బంది ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# అంతర్ రాష్ట్ర క్రిమినల్ అరెస్ట్

## - గోవాకు ప్రత్యేక టీం తో వెళ్లి ఆఫీస్ ఖాన్ అరెస్ట్

### - ఐదేళ్లుగా తప్పించుకు తిరుగుతున్న నిందితుడు



సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి....గోవా నుంచి హైదరాబాద్ తో పాటు మెదక్ సంగారెడ్డి ఇతర రాష్ట్రాలకు మద్యం అక్రమంగా సరఫరా చేసే నొటోరియల్ క్రిమినల్ పిడి యాక్టులో నిందితుడు ఆఫీస్ కానును జహీరాబాద్ ఎక్సైజ్ పోలీసులు అరెస్ట్ చేశారు. మధ్యప్రదేశ్ కి చెందినటువంటి ఆఫీస్ ఖాన్ చాలా కాలంగా గోవా నుంచి పలు ప్రాంతాలకు అక్రమంగా మద్యం రవాణా చేస్తూ ఉన్న కేసు ల్లో ఆఫీస్ ఖాన్ నిందితుడిగా ఉన్నాడు.ఐదు సంవత్సరాల నుంచి తప్పించుగా తిరుగుతున్నటువంటి ఎనిమిది తొడిని వెంటనే అరెస్టు చేయాలని ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ విబి కమలహాసన్ రెడ్డి మెదక్ డిప్యూటీ కమిషనర్ హరికృష్ణ కి ఇచ్చినటువంటి ఆదేశాల మేరకు ఒక ప్రత్యేకతేమను ఏర్పాటు చేశారు.ఈ టీం గోవాకు వెళ్లి గోవా పోలీసుల సహకారంతో నిందితుడిని అరెస్ట్ చేసి జహీరాబాద్ కు తీసుకువచ్చారు.జహీరాబాద్ తో పాటు శంషాబాద్ చేవెళ్ల కుత్బుల్లాపూర్ ఇతర ఇతర రాష్ట్రాల్లో అనేక కేసుల్లో నమోదయి ఉన్నాయి.2016 సంవత్సరంలో నాలుగులోళ్లు మద్యాన్ని అక్రమంగా తెలంగాణకు సర్పంచి చేస్తున్న సమయంలో మద్యాన్ని సీజ్ చేసి పీడీ యాక్ట్ కేసు నమోదు చేశారు. జహీరాబాద్ ఎక్సైజ్ ఎక్సైజ్ సీఐ శ్రీనివాసరెడ్డి అరెస్ట్ చేసి కోర్టులో హాజరు పరిచారు.ఐదేళ్ల నుంచి తప్పించుకు దొరుకుతున్నటువంటి నొటోరియల్ క్రిమినల్ ని పట్టుకొని అరెస్ట్ చేయడం పట్ల ఎక్సైజ్ అధికారులను ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ వి.బి. కమలా సన్ రెడ్డి అభినందించారు.

# రైతుల భూముల్లో రియల్ ఎస్టేట్ వ్యాపారి జులూమ్ ?

## దౌర్జన్యంగా రియల్ ఎస్టేట్ వ్యాపారులు పట్టాభూమి కబ్జా ?

కొండాపూర్ మేజర్ న్యూస్ : దౌర్జన్యంగా రియల్ ఎస్టేట్ వ్యాపారులు పట్ట భూమిని కబ్జా చేసిన సంఘటన కొండాపూర్ మండలం ముందేనిపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్ళగా ఆ గ్రామానికి చెందిన అర్సగొల్ల లక్ష్మి, ఎర్రోళ్ల ఎల్లమ్మ, సాయి లక్ష్మమ్మ, నర్సగోల్ల కృష్ణ రైతులుకు గ్రామ శివారులోని సర్వేనెంబర్ 60లో13గుంటల పట్టా భూమిని ఆనంద్





కుమార్ రెడ్డి,రాములు,కళ్యాణ్ కలిసి రైతుల పట్టా భూమిపై కన్నేసి అన్యాయంగా కబ్జా చేసి స్థానిక రైతులను బెదిరించి కబ్జా చేసి, చుట్టు ప్రహరీ గోడ నిర్మించి, ఇంటి నిర్మాణాన్ని నిర్మాణాలు నాల పర్మిషన్ లేకుండా, ఇష్టానుసారంగా నిర్మాణం చేపడుతూ..మా భూమిని ఎందుకు కబ్జా చేసావు అని ప్రశ్నిస్తే వారి పైన భౌతిక దాడులు,బెదిరింపులకు గురి చేస్తున్నాడు.

# ఉత్సాహ భరిత వాతావరణంలో సీఎం రేవంత్ రెడ్డి క్రికెట్ కప్ టోర్నీ



సిద్దిపేట:మేజర్ న్యూస్: సిద్దిపేట జిల్లా కేంద్రంలోని స్థానిక ప్రొఫెసర్ జయశంకర్ మినీ స్టేడియంలో గడ్డం శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో సిఎం రేవంత్ రెడ్డి క్రికెట్ కప్ టోర్నమెంట్ విజయవంతంగా కొనసాగుతుంది.ఈ క్రీడా పోటీల్లో భాగంగా గురువారం జరిగిన క్రికెట్ క్రీడా పోటీల ఫలితాల వివరాలు తెలియజేశారు నిర్వాహకులు. గురువారం జరిగిన పోటీలకు సిద్దిపేట కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు అత్తు ఇమామ్,స్థానిక మున్సిపల్ కౌన్సిలర్ సాకి ఆనంద్ లు విచ్చేసి టాస్ వేసి మ్యాచ్ ప్రారంభించారని తెలిపారు.పోటిల్లో భాగంగా ముందుగా చిన్నకోడూర్ %ూ% సికింద్లా పూర్ జట్లు తలపడగా మొదటగా బ్యాటింగ్ చేసిన సికింద్లాపూర్ 10 ఓవర్లలో 56/5 పరుగులు చేసింది.తర్వాత బ్యాటింగ్ చేసిన చిన్నకోడూర్ 6.1 ఓవర్లలోనే 57/1 పరుగులు చేసి 9 వికెట్ల తేడాతో గెలుపొందగా ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ రాజును వరించింది.రెండవ మ్యాచ్:-అల్లిపూర్ %ూ% బుస్సాపూర్ జట్ల మధ్య జరుగగా మొదటగా బ్యాటింగ్ చేసిన అల్లిపూర్ 10 ఓవర్లలో 60/8 పరుగులు చేసింది.లక్ష్య చేదనలో బుస్సాపూర్ 4.2 ఓవర్లలో 61/2 పరుగులు చేసి 8 వికెట్ల తేడాతో గెలవగా ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ రజనీకాంత్ రెడ్డి అందుకున్నారు.మూడవ మ్యాచ్:- రాముని పట్ల %ూ% పొన్నాల జట్ల మధ్య జరుగగా మొదటగా బ్యాటింగ్ చేసిన రాముని పట్ల 10 ఓవర్లలో 64/6 పరుగులు చేసింది.తర్వాత బ్యాటింగ్ చేసిన పొన్నాల 5.3. ఓవర్లలో 65/2 పరుగులు చేసి 8 వికెట్ల తేడాతో గెలిచింది.ఇందులో ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ కేకేఆర్ దక్కించుకున్నాడు.నాలుగవ మ్యాచ్:-మూన్ స్టార్ %ూ% అల్ఫతే టీం జట్ల మధ్య జరుగగా మొదటగా బ్యాటింగ్ చేసిన మూన్ స్టార్ 10 ఓవర్లలో 1 వికెట్ కోల్పోయి 134 పరుగులు చేసింది.తర్వాత బ్యాటింగ్ చేసిన అల్ఫతే టీం 7 ఓవర్లలో 37/9 పరుగులకే పరిమితం అవగా మూన్ స్టార్ 97 పరుగుల తేడాతో గెలిచింది.ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ ఎండి నసీరుద్దీన్ దక్కించుకున్నాడు.అనంతరం నిర్వాహకులు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ గ్రహీతలకు బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు చెంది రెడ్డి నరేందర్ రెడ్డి, శివకుమార్ రెడ్డి,నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# జిపి కార్మికులకు కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలి

**- 5 నెలల పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలి - ఆర్డీవో కార్యాలయం ముందు ధర్నా - సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి జి. సాయిలు**



అందోల్ మేజర్ న్యూస్ : గ్రామపంచాయతీ కార్మికులకు పెరిగిన ధరలకు అనుగుణంగా కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి జి. సాయిలు డిమాండ్ చేశారు. గురువారం జోగిపేట ఆర్డిఓ కార్యాలయం ముందు గ్రామపంచాయతీ కార్మికులతో కలిసి ధర్నా కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికులకు ఐదు నెలలుగా జీతాలు చెల్లించడం లేదని ఆయన ఆరోపించారు. గ్రామపంచాయతీకి వచ్చే నిధులలో మొట్టమొదట కార్మికుల జీతాలు ఇవ్వాలని జీవో నెంబర్ 60 ఉన్నప్పటికిని అధికారులు వాటిని పట్టించుకోవడం లేదన్నారు. జీతాలు అడిగితే కార్యదర్శులు బెదిరింపులకు గురి చేస్తున్నారని, అలా చేస్తున్న వారిపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. పనిచేసే క్రమంలో సబ్బులు, నూనెలు ఇవ్వడం లేదని ఆయన అన్నారు. కార్మికులకు ఐడి కార్డులు, రూ.50 లక్షల ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. గ్రామాలలో కార్మికులతో అన్ని రకాల పనులు చేయించుకుంటున్న వారికి మాత్రం కనీస వేతనాలు ఇతర సౌకర్యాలు కల్పించకుండా వెట్టిచాకిరి చేయించుకుంటున్నారు. అన్నారు. గతంలో 2018 సంవత్సరంలో గ్రామపంచాయతీ కార్మికులు సమ్మె చేస్తే అప్పటి ప్రభుత్వం రూ.9500 జీతం పెంచిందని, అవి కూడా రెగ్యులర్గా ఇవ్వడం లేదని ఆయన అన్నారు. జీతాల విషయంలో ఎంపీడీవో, ఎంపీ ఓ, కార్యదర్శులను అడిగితే కార్మికులను బెదిరిస్తూ ఇష్టం ఉంటే పనులు చేయండి లేదంటే వెళ్లిపోండి అని హుకుం జారీ చేస్తున్నారని ఇది మంచి పద్ధతి కాదని ఆయన అన్నారు. గ్రామపంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కారానికి రాబోవు కాలంలో మరో మారు పోరాటం తప్పదని ఆయన అన్నారు. అనంతరం జోగిపేట ఆర్డిఓ పాండు కు వినదీ పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు అందోల్ డివిజన్ కార్యదర్శి డి. విద్యాసాగర్, గ్రామపంచాయతీ కార్మికులు మల్లేశం, మహేష్, సాయి, పెంటయ్య, దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

# ఎర్ధనూర్ గ్రామంలో చౌడమ్మల జాతరలో పాల్గొన్న జగ్గారెడ్డి

సంగారెడ్డి మేజర్ న్యూస్ : కంది మండలం ఎర్ధనూర్ గ్రామంలో చౌడమ్మల జాతర ఘనంగా నిర్వహించారు. ఈ జాతరలో టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతరను అందరూ సంతోషంగా జరుపుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఆంజనేయులు, గ్రామ నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## కౌడిపల్లి మండలం బీజేపీ అధ్యక్షునిగా కాజీపేట రాకేష్ఏ కగ్రీవంగా ఎన్నిక




కౌడిపల్లి మేజర్ న్యూస్: కౌడిపల్లి మండల బిజెపి నూతన అధ్యక్షునిగా మండల పరిధి వెల్మకన్న గ్రామనికి చెందిన కాజీపేట రాకేష్ ను గురువారం నాడు మెదక్ పట్టణ బిజెపి కార్యాలయంలో ఏకగ్రీవంగా నిన్నుకొని నియమించినట్లు మెదక్ జిల్లా ఎన్నికల ఇంచార్జి చంద్రయ్య తెలిపారు. గత కొన్ని రోజులుగా బూత్ స్థాయి నుండి అభిప్రాయ సేకరించామని అందులో భాగంగా మెజారిటీ ఎక్కువగా కాజీపేట రాకేష్ కు వచ్చిందని అందుకే ఏకగ్రీవంగా నియమించడం జరిగిందని, రాకేష్ మొదటి నుంచి పార్టీలో చురుగ్గా పనిచేస్తూ అందరి మన్ననలు పొందుతున్నాడని, ఇంకా ఎంతో పై స్థాయికి రావాలని ఈ సందర్భంగా పేర్కొన్నారు. అనంతరం నూతన అధ్యక్షుడిని పార్టీ కార్యవర్గం శాలువాతో ఘనంగా సత్కరించారు. అలాగే జిల్లా కౌన్సిల్ మెంబర్ గా తిమ్మాపూర్ గ్రామానికి చెందిన నిరుడి మహిపాల్ ని నియమించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు రాకేష్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి రెండవసారి కూడా ఎన్నుకున్నందున పార్టీకి ఎంతో రుణపడి ఉంటానని, పార్టీ పటిష్టతకు నిరంత కృషి చేసి స్థానిక సంస్థల ఎన్నికల్లో మెజార్టీ స్థానాల్లో బిజెపి పార్టీ అభ్యర్థులను గెలిపించేందుకు తన వంతు కృషి చేస్తానని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి కార్యవర్గం తదితరులు పాల్గొన్నారు.

## సిద్దిపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు పూర్వ విద్యార్థుల చేయూత



సిద్దిపేట:మేజర్ న్యూస్: సిద్దిపేట జిల్లా కేంద్రంలోని స్థానిక దప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 1974 సంవత్సరంలో డిగ్రీ పూర్తి చేసుకున్న పూర్వ విద్యార్థులు ఇటీవలే స్వర్ణోత్సవాలను ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా తాము చదువుకున్న కళాశాల అభివృద్ధికి తమ వంతుగా ఆర్థిక సహకారం అందిస్తామని మాట ఇచ్చారు.అందులో భాగంగా గురువారం పూర్వ విద్యార్థుల బృందం కళాశాలకు వచ్చి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సునీతను కలిసి ఆరు లక్షల రూపాయల చెక్కులు అందజేశారు.అనంతరం తమ కళాశాలలో చదివి ఎంతో ఎత్తుకు ఎదిగి తిరిగి చదువుకున్న కళాశాలకు ఐదు లక్షల రూపాయలు అందజేసిన జిహెచ్ఎంసి రిటైర్డ్ ఉద్యోగి ఉప్పల నరసయ్యను,లక్ష రూపాయలు అందజేసిన ఆర్ ఎం సి ప్యాకేజింగ్ సంస్థల అధినేత అబ్బ మల్లారెడ్డిలను ఘనంగా సత్కరించారు కళాశాల ప్రిన్సిపల్ సునీత.ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు సిద్దిపేట మాజీ మున్సిపల్ చైర్మన్,ప్రముఖ న్యాయవాది చొప్పదండి హరిచంద్ర,గణేష్,ఎం.మహిపాల్ రెడ్డి,పి.సత్యనారాయణ,బి.నర్సయ్య,జి.రమేష్ లతో పాటు కళాశాల వైస్ ప్రిన్సిపల్ డా.పి అయోధ్య రెడ్డి,పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ గోపాల సుదర్శనం,ఐక్య కో ఆర్డినేటర్ డాక్టర్ మధుసూదన్,డాక్టర్ లీలావతి,డాక్టర్ ఉమామహేశ్వరి, సూపరింటెండెంట్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

## వైకుంఠ ఏకాదశికి ముస్తాబైన నరసింహ దేవాలయం

### తూప్రాన్ లోని ఏకైక ఉత్తర ద్వారా దేవాలయం

### కూర్మనారసింహస్వామి దేవాలయం



తూప్రాన్: మేజర్ న్యూస్ : ఈనెల 10వ తేదీ శుక్రవారం వైకుంఠ ఏకాదశి సందర్భంగా తూప్రాన్ లోని కిష్టాపూర్ రోడ్ లో రామాలయం సమీపంలో స్వయంభు దేవాలయం ఉత్తర ద్వారా దేవాలయంగా పేరు పొందిన అతి పురాతనమైన దేవాలయం వైకుంఠ ఏకాదశి పురస్కరించుకొని శుక్రవారం ఉదయం నుండి స్వామివారికి అభిషేకం విష్ణు సహస్రనామ పారాయణం కళ్యాణ మహోత్సవం పూజా కార్యక్రమాలు వైభవ్ పేతుండ నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

# సామాజిక సమస్యల పరిష్కారానికి బీసీల రాజకీయ శక్తి అవసరం




సోమాజిగూడ/మేజర్ న్యూస్ : తెలంగాణలో బీసీల రాజకీయ సమర్థతను పెంపొందించేందుకు తెలంగాణ రాజకీయ శక్తి కోసం బీసీ నాయకత్వం పేరుతో రాష్ట్రస్థాయి చర్చా వేదిక సోమాజిగూడ ప్రెస్ క్లబ్లో నిర్వహించబడింది. ఈ సమావేశానికి బీసీ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు నాగనమోని చెన్న రాములు అధ్యక్షత వహించారు. బీసీల చారిత్రక అన్యాయాలను అరికట్టడం, సామాజిక అభివృద్ధి సాధనకు బీసీ నాయకులు రాజకీయ శక్తిని సాధించాల్సిన అవసరాన్ని చర్చించారు. సమావేశాన్ని నవసంఘర్షణ సమితి జాతీయ అధ్యక్షుడు పంజాల జైహింద్ ప్రారంభించారు. గత 75 ఏళ్ల స్వతంత్ర భారతదేశంలో బీసీలు అన్ని విధాలుగా వివక్షకు గురయ్యారు. తెలంగాణలో 60% జనాభా ఉన్నప్పటికీ, బడ్జెట్ కేటాయింపులు, ఆర్థిక మద్దతు, విద్య, ఉపాధి రంగాల్లో బీసీలు పూర్తిగా వెనుకబడి ఉన్నారు, అని ఆయన పేర్కొన్నారు. ఇకపై బీసీ ఓట్లు బీసీ నాయకులకే పడాలి. అప్పుడే బీసీలు పాలనలోకి వచ్చి సమాజాన్ని మార్పు దిశగా నడిపించగలరు, అని జైహింద్ అన్నారు.

**కీలక అంశాలపై విస్తృత చర్చ....** సమావేశంలో పలువురు నేతలు మాట్లాడుతూ బీసీలకు అవకాశాలను దూరం చేయడానికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను తీవ్రంగా ఖండించారు. ఉడుత మల్లేశ్ మాట్లాడుతూ, రిజర్వేషన్తో పాటు .29 వంటివి రాజ్యాంగ విరుద్ధంగా బీసీలకు ఉపాధి అవకాశాలను దెబ్బతీస్తున్నాయి, అని అన్నారు. రిటైర్డ్ కానిస్టేబుల్ శ్రీశైలం మాట్లాడుతూ, తెలంగాణ కోసం బీసీలు చేసిన త్యాగాలకు అనుగుణంగా ఫలితాలు రాలేదని వాపోయారు. బీసీలు ప్రాణత్యాగాలు చేసినా, చివరికి అభివృద్ధి నిధులను అగ్రకుల పాలకులు స్వంత ఖజానాలో దాచుకున్నారు. ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలను నిర్వీర్యం చేసి, ప్రైవేట్ విద్యాసంస్థలకు ప్రోత్సాహం ఇస్తున్నారు, అని పేర్కొన్నారు. **రాజకీయ శక్తి కోసం పిలుపు...** డా. శివ ముదిరాజ్ మాట్లాడుతూ, బీసీలు ఐక్యంగా రాజకీయ శక్తిని సాధించాల్సిన అవసరం ఉందని అన్నారు. మన జనాభాకు తగిన ప్రాతినిధ్యం లేకపోతే, బీసీలు ద్వితీయ శ్రేణి పౌరులుగా ఉండిపోతారు. బీసీలకు తగిన న్యాయాన్ని సాధించాలంటే, పాలనలోకి వెళ్లడం తప్పనిసరి, అని అన్నారు. వక్తలు బడ్జెట్ కేటాయింపుల లోపం, విద్యా వ్యవస్థల విధ్వంసం, ఉద్యోగాల భర్తీ చేయడంలో నిర్లక్ష్యం వంటివి బీసీల అభివృద్ధికి ప్రధాన ఆటంకాలుగా ఉన్నాయని విమర్శించారు. బీసీ విద్యార్థులకు అందుబాటు ధరలో విద్యను అందించడంలో ప్రభుత్వం విఫలమైందని, దీనికి గట్టి ప్రతిస్పందన అవసరమని నొక్కిచెప్పారు.

**తీర్మానం...** ఈ సమావేశం బీసీ నాయకులు, ఓటర్ల ఐక్యతకు పిలువునిస్తూ ముగిసింది. నాగనమోని చెన్న రాములు మాట్లాడుతూ, బీసీలు అన్ని వర్గాలకు న్యాయం చేయగల నాయకులను అధికారంలోకి తీసుకురావడం ద్వారా మాత్రమే సమాజ సమస్యలకు పరిష్కారం లభిస్తుంది, అని అన్నారు. రాబోయే ఎన్నికల్లో బీసీ నాయకులకు మద్దతు ఇవ్వాలని, బీసీల ఆత్మగౌరవాన్ని నిలబెట్టే విధంగా ప్రభుత్వంలో ప్రాతినిధ్యం సాధించాలని ఫోరం స్పష్టం చేసింది. రాజ్యాధికారమే బీసీల అభివృద్ధికి మార్గం అని నాయకులు వెల్లడించారు. కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా శ్రీశైలం ముదిరాజ్ ... త్వరలో జరగనున్న అదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్, మెదక్ జిల్లా ల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బి.సి సామజిక వర్గానికి చెందిన అభ్యర్థిగా పోటీలో నిలిచిన శ్రీశైలం ముదిరాజ్ గెలువు కోసం ప్రతి బి.సి సామజిక వర్గానికి చెందిన అందరూ పట్టభద్రుల ఓటు వేసి గెలిపించాలని ఈ సందర్భంగా బి సీ సంఘాల నాయకులు పిలువునిచ్చారు.

# వృధాగా లైబ్రరీ ఓపెన్ ఆడిటోరియం




ముషీరాబాద్,మేజర్న్యూస్ : చిక్కడపల్లిలోని సిటీ సెంట్రల్ లైబ్రరీ ఓపెన్ ఆడిటోరియం గత దశాబ్దకాలంగా పైగా నిరుపయోగంగా మారిపోయింది. రీడింగ్ హాల్గా మారిపోయింది. లైబ్రరీ అంటే కేవలం పుస్తకాలే కాదు కవులు, కళాకారులు,సాహితీవేత్తలు విద్యావంతుల నిరంతర కలయికగా ఉండాలి. నిరుద్యోగులకు రీడింగ్ హాల్గా మారిపోయింది ఈ లైబ్రరీ. ఆటవిడుపుగా విద్యార్థులకు సాహిత్యకళా సంబరాలు దోహదపడతాయి. గత ప్రభుత్వం నోటిఫికేషన్లు వేయక నిరుద్యోగులు ఇబ్బంది పడ్డారు ఆగ్రహంగా ఉన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక వరుసగా నోటిఫికేషన్లు, ఉద్యోగాలు వస్తున్న సందర్భంగా విద్యార్థులు సంతోషంగా ప్రభుత్వానికి సానకూలంగా ఉన్నారు. మొదటి అంతస్తులోని సమావేశ మందిరంలో మాత్రమే నూటికో కోటికో ఒక్క ప్రోగ్రాం జరుగుతుంది. నగరంలో కళావేదికలులేక , ఉన్నా అధిక రెంట్ సమయానికి అనుకూలంగా డేట్స్ కు హాల్ దొరకకపోవడం జరుగుతుంది. దాతల సహకారంతో నిర్మించబడ్డ ఓపెన్ ఆడిటోరియం, సమావేశ మందిరం నిరుపయోగంగా ఉన్నాయి. విద్యార్థులు అభ్యంతరం చెబుతారనే సాకుతో ఈ వేదికలను నిరుపయోగంగా ఉంచడంపై కళా'సంస్థల నిర్వాహకులు ఆవేదన చెందుతున్నారు.

# మధుయాష్కికి ఐనాల వినయ్ పటేల్ శుభాకాంక్షలు



వనస్థలిపురం,మేజర్న్యూస్ఃటి. పిసిసి ప్రచార కమిటి చైర్మన్, ఎల్బీనగర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ మధు యాష్కి గౌడ్ ను ఎన్ఎస్యుఐ తెలంగాణ రాష్ట్ర నాయకులు ఐనాల వినయ్పటేల్ మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. మధు యాష్కికి పుష్పగుచ్చాలు అందజేసిన వినయ్ శాలువాతో సత్కరించి నూతన సంవతసరం శుభాకాంక్షలు తెలిపారు.

# బ్లడ్ డొనేషన్ డ్రైవ్తో ఘనంగా వార్షికోత్సవాన్ని జరుపుకున్న ఫెర్నాండెజ్ హాస్పిటల్

**- ఈ రక్తదాన కార్యక్రమంలో వందమందికి పైగా పాల్గొని రక్తదానం చేశారు...**

**- ఫెర్నాండెజ్ హాస్పిటల్ వార్షికోత్సవంలో భాగంగా మాత్రమే కాకుండా., సామాజిక బాధ్యతలో భాగంగా రక్తదాన శిబిరం**



సోమాజిగూడ /మేజర్ న్యూస్ : ఫెర్నాండెజ్ హాస్పిటల్ 14వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని ఫెర్నాండెజ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో తలసేమియా మరియు సికిల్ సెల్ సొసైటీ () సహకారంతో జనవరి 8 వ తేదీన సాటి మనుషుల ప్రాణాలను నిలిపే రక్తదాన కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ చొరవ అత్యవసర సమయంలో ప్రాణాలను కాపాడటం, అవసరమైన రోగులకు ముఖ్యంగా తలసేమియా మరియు సికిల్ సెల్ వ్యాధితో పోరాడుతున్న వారికి తగినంత రక్త సరఫరాను అందించడం, రక్త నిల్వలను ఏర్పాటు చేయడమే లక్ష్యంగా నిర్వహించారు. సామాజిక బాధ్యతగా నిర్వహించిన ఈ బ్లడ్ డొనేషన్ డ్రైవ్కు అద్భుత స్పందన లభించింది. ఇందులో 100 మందికి పైగా రక్త దాతలు రక్తదానం చేయడానికి ముందుకు వచ్చారు. ఈ కార్యక్రమంలో ఫెర్నాండెజ్ ఫౌండేషన్ సిబ్బంది, సభ్యులు, రోగుల కుటుంబ సభ్యుల తదితరులు పాల్గొని ఒక సమాజాహిత కార్యక్రమంలో సమిష్టి కృషికి నిదర్శనంగా నిలిచారు. ఈ సందర్భంగా ఫెర్నాండెజ్ ఫౌండేషన్ అడ్మినిస్ట్రేషన్ ఆపరేషన్స్ అసోసియేట్ డైరెక్టర్ డాక్టర్ తేజస్విని కుష్నూర్ రక్త దాతలందరికీ కృతజ్ఞతలు తెలుపుతూ.., ఈరోజు దానం చేసిన ప్రతి యూనిట్ రక్తం అవసరంలో ఉన్న రోగులకు ప్రాణాధారంగా నిలుస్తుంది. ఈ అఖండ స్పందన సేవాభావంతో నిలిచిన మా ఆసుపత్రి పునాదులకి మించి ఆరోగ్య సంరక్షణకు మద్దతు ఇవ్వడంలో స్ఫూర్తిగా నిలుస్తుందని, ఈ విజయం మా నిరంతర కృషి నిబద్ధతను ప్రతిబింబిస్తుందని అన్నారు. తలసేమియా మరియు సికిల్ సెల్ సొసైటీ జాయింట్ సెక్రటరీ శ్రీ అలీమ్ బేగ్ ఇటువంటి కార్యక్రమాల ప్రాముఖ్యతను వెల్లడిస్తూ.. దీర్ఘకాలిక రక్త రుగ్మతలు ఉన్నవారికి నిరంతర రక్తమార్పిడి అవసరం. ఇలాంటి గొప్ప ప్రభావవంతమైన కార్యక్రమంలో ఫెర్నాండెజ్ ఫౌండేషన్తో భాగస్వామ్యం కావడం మాకు గర్వకారణంగా ఉందని పేర్కొన్నారు. ఈ రక్తదాన కార్యక్రమం 100 యూనిట్ల రక్తాన్ని సేకరించింది. ఇది రక్తమార్పిడి అవసరమున్న రోగులకు, ముఖ్యంగా సంరక్షణలో ఉన్న సికిల్ సెల్ ఎనీమియా బాధితులకు ప్రత్యక్షంగా ప్రయోజనం చేకూరుస్తుంది. ఈ రెండు సంస్థల ఆధ్వర్యంలో స్వచ్ఛంద సేవకులు, రక్త దాతలకు కర్తవ్య నిర్వహణకు అవకాశం కల్పించారు. ఈ మహోత్తర కార్యక్రమంలో భాగమైన వారికి క్రమం తప్పకుండా రక్తదానం చేయడం యొక్క ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పించారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం కార్పొరేటర్ ముద్దం



నిజాంపేట్ మేజర్ న్యూస్ : ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని, స్థానికంగా నెలకొన్న సమస్యలను శాశ్వతంగా పరిష్కరించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ పేర్కొన్నారు. గురువారం ఓల్డ్ బోయిన్పల్లి 119 డివిజన్లో ఆర్ఆర్ నగర్ రోడ్ నెంబర్ 6 లో జిహెచ్ఎంసి అధికారులతో కలిసి రోడ్స్, నాళాలను కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఆర్ నగర్ కాలనీ వాసులు జిహెచ్ఎంసి ఏఈ ఆశ, వర్క్ ఇన్స్పెక్టర్ శ్రీకాంత్ కాలనీ అధ్యక్షులు శ్రీనివాసరావు, కరుణాకర్ రెడ్డి, చలపతి చక్రధర్, మురళీధర్ గౌడ్, రఘునాథ్, శ్రీనివాస్, మల్లేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# టీచర్స్ కాలనీలో పార్కును పరిశీలించిన కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి

వనస్థలిపురం,మేజర్న్యూస్ఃబిఎన్రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని పంచాయితీరాజ్ టీచర్స్ కాలనీ ఫేస్-1లో నిర్మించనునున్న పార్కును స్థానిక కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి కాలనీ వాసులతో కలిసి పర్యావేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దశల వారిగా కాలనీలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు భూపాల్రెడ్డి, ప్రధాన కార్యదర్శి ప్రభాకర్రెడ్డి, మల్లారెడ్డి, రాంరెడ్డి, నరేందర్రెడ్డి, యుక్తాంతరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# గురుకుల ప్రవేశ పరీక్షలకు ఆహ్వానం




కొల్చారం మేజర్ న్యూస్: తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం చేత నిర్వహించబడుతున్న సాంఘిక సంక్షేమ గిరిజన సంక్షేమ మహాత్మా జ్యోతిరావు పూలే వెనుకబడిన తరగతి సంక్షేమ మరియు సాధన గురుకుల పాఠశాలల్లో 2025-26 సంవత్సరానికి వివిధ తరగతిలో ప్రవేశించడానికి ఉద్దేశించి ప్రవేశ పరీక్ష పీజీ సెట్ 2025కు ఆన్లైన్ దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ప్రధానోపాధ్యాయులు సత్య కుమారి మరియు జోన్ 3 సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయం కళాశాలకు కొల్చారం మెదక్ జిల్లా తెలిపారు 2024-25 విద్య సంవత్సరంలో ప్రభుత్వ లేదా ప్రభుత్వం గుర్తింపు పొందిన పాఠశాలలో 4వ.5వ.6వ.7వ.8వ.6వ.9వ. తరగతి బ్యాక్ లాంగ్ ఖాళీలు మిగిలిన సీట్లలో ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానించబడ్డాయి ప్రత్యేక పాఠశాలల్లో ఆరవ తరగతి అంటే సైనిక్ స్కూల్ రుక్మాపూర్ మరియు పైన ఆర్ట్స్ స్కూల్ మల్కాజ్గిరి (సి ఓ ఇ) లలో 9వ తరగతి అంటే టీజీ డబ్ల్యూ ఆర్ ఎస్/జెసి అలుగునూర్ సి ఓ ఈ డి. గౌలిదొడ్డి. జి . మరియు 8వ తరగతి అంటే టి జి ఎస్ డబ్ల్యూ ఆర్ ఎస్/జెసి ఖమ్మం. బి . మరియు టి జి టి డబ్ల్యూ ఆర్ ఎస్. పరిగి. జి. మొత్తం 643 రెసిడెన్షియల్ పాఠశాలల ఎస్ సి సి ఎస్టి. బీసీ. ఆర్థికంగా వెనకబడిన ఈ డబ్ల్యూ ఎస్ విద్యార్థిని విద్యార్థులకు ఈ ప్రవేశ పరీక్షకు దరఖాస్తులు కొరకు అర్హులు అని తెలిపారు వీరికి సంబంధించిన ఆర్థిక ఆదాయం పట్టణాల్లో అయితే రెండు లక్షల రూపాయలు సంవత్సరానికి ఉండాలి మరియు గ్రామీణ ప్రాంతాల వారికి 1,50,000 లోపు సంవత్సర ఆదాయం ఉన్నవారికి అర్హులని తెలిపారు ఆసక్తిగల విద్యార్థిని విద్యార్థులు ఆన్లైన్ ద్వారా అప్లై చేసుకోగలరు దీనికి సంబంధించిన వివరాలు .https:tgswres.Telangana.in. ద్వారా విద్యార్థులు అప్లై చేసుకోగలరు ప్రవేశ పరీక్షలు ప్రతిభ కనబరిచిన వారిని ఎంపిక చేసుకున్న పాఠశాల ప్రాధాన్యత ప్రకారము ప్రవేశ కల్పించబడును దీనికి సంబంధించిన పూర్తి వివరాలు సమీప ఆన్లైన్ సెంటర్లో తెలుసుకోగలరు దరఖాస్తులు సమర్పించుకోవడానికి చివరి తేదీ 01-02-2025, పరీక్ష తేదీ 23:02-2025 తెలపడం జరిగింది కొల్చారం గురుకుల ప్రధానోపాధ్యాయురాలు సత్యకుమారి కొల్చారం ప్రిన్సిపల్ జూన్ 3 కొల్చారం మేల్ జిల్లా రాజన్న సిరిసిల్ల జోన్.




## జాతీయ రహదారిపై ప్రమాదాల నివారణకు ప్రత్యేక శిక్షణ : తూప్రాన్ డిఎస్పి వెంకట్ రెడ్డి

తూప్రాన్:మేజర్ న్యూస్ : 44వ జాతీయ రహదారిపై ప్రమాదాల నివారణకై సేవ్ లైఫ్ ఫౌండేషన్ వారు 44వ జాతీయ రహదారి ని దత్తత తీసుకుని ప్రత్యేక సిబ్బందిని ఏర్పాటు చేసి ప్రమాదాల నివారణకు గురువారం ఉదయం శిక్షణ ఇచ్చారు. అందులో భాగంగా అతివేగంగా ప్రయాణించే వాహనాలపై ఆటోమేటిక్ ఛానల్ జనరేట్ అయ్యేవిధంగా ఏ.ఎన్.పి.అర్ కెమేరాలు ఏర్పాటు చేశారు. అలాగే రోడ్ ఇంజనీరింగ్ డిఫెక్ట్ ఉన్న ప్రదేశాలను గుర్తించి దానిని సరి చేయడానికి ప్రణాళికల రూపొందిస్తూ 44వ జాతీయ రహదారిపై ఉన్న పోలీసు సిబ్బందిలో ఫస్ట్ రెస్పాండెంట్స్ అందరికీ గురువారం ప్రథమ చికిత్స మరియు శత గాత్రులను సురక్షితముగా తరలించే శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎస్పీ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ సేవ్ లైఫ్ ఫౌండేషన్ వారి సహాయం ఎన్ హెచ్ 44 పై ప్రమాద నివారణకు ఎంతో దోహదపడుతుందని వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో తూప్రాన్ సి. ఐ రంగ కృష్ణ, ఎస్ ఐ శివానందం, మనోహరబాద్ ఎస్ ఐ సుభాష్ గౌడ్ లతోపాటు సేఫ్ లైఫ్ ఫౌండేషన్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.




# కొల్చారం మండలం బిజెపి నూతన అధ్యక్షులు హరీష్



కుల్చారం మేజర్ న్యూస్: గురువారంమెదక్ జిల్లా భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో నూతన మండల అధ్యక్షులు నియామకం జరిగింది ఈ యొక్క కార్యక్రమాన్ని మెదక్ జిల్లా అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్ , అలాగే భారతీయ జనతా పార్టీ మెదక్ జిల్లా పోలింగ్ అధికారిగా విచ్చేసిన రాష్ట్ర నాయకులు మీసాల చంద్రయ్య ఆధ్వర్యంలో జరిగింది. దీనికి గాను బూత అధ్యక్షులు, క్రియాశీల సభ్యులు, శక్తి కేంద్రం ఇన్చార్జిలు మరియు మండల సీనియర్ నాయకులు అభిప్రాయం మేరకు జిల్లా వర్కింగ్ కమిటీ మరియు రాష్ట్ర పార్టీ నిర్ణయం తీసుకొని ప్రకటించబడింది. ఈరోజు బిజెపి కొల్చారం మండల అధ్యక్షునిగా ఘనపూర్ హరీష్ ని ప్రకటించబడింది ఈ కార్యక్రమంలో భారతీ-య జనతా పార్టీ రాష్ట్ర నాయకులు మండల ఇంచార్జ్ శ్రీ వాల్దాసు మల్లేష్ గౌడ్ జిల్లా ప్రధాన కార్యదర్శి గోద రాజేందర్ , మెదక్ జిల్లా కౌన్సిల్ మెంబర ఎంచర్ల శేఖర్ యాదవ్ ,కొల్చారం మండలం మాజీ అధ్యక్షుడు పాతూరీ దయాకర్ గౌడ్ , కొల్చారం మండల కిసాన్ మోర్చాఅధ్యక్షులు రవికాంత్ గారు, కొల్చారం మండల గిరిజనమోర్చా అధ్యక్షులు కేతావత్ పూల్ సింగ్ గారు, రంగంపేట శక్తి కేంద్రం ఇంచార్జ్ చిట్కుల గిరి , పైతర బూత్ అధ్యక్షుడు కోరంపల్లి సురేష్, కిష్టాపూర్ బూత్ అధ్యక్షుడు దుర్గాప్రసాద్ , ఎనగండ్ల బూత్ అధ్యక్షులు శ్రీశైలం,చిన్న ఘనపూర్ బూత్ ప్రధాని కార్యదర్శి కొత్త కిరణ్ .మరియు వివిధ మండల బూత్ అధ్యక్షులు మరియు నాయకులు పాల్గొన్నారు.

## బీజేపీ మండల అధ్యక్షులు గా కర్ణం ఆదిత్య



సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : సదాశివపేట మండల అధ్యక్షులు గా అంకెనపల్లి గ్రామానికి చెందిన కర్ణం ఆదిత్య ను భారతీయ జనత పార్టీ నియమించడం జరిగింది. భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షునిగా నియమించినందుకు ఎంతో సంతోషిస్తునాని, నన్ను అధ్యక్షుడిగా నియమించిన మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు కు, జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజి రెడ్డి కి, రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులకు, పార్టీ కార్యకర్తలకు నా మిత్రులకు సహకరించిన వారందరికీ ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. మీరందరూ నాపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని నిత్యం ప్రజల సమస్యల గురించి పోరాడుతూ అందరికి అందుబాటులో ఉంట్టు పార్టీని ముందుకు తీసుకెళ్తానని మీ అందరి ఆశీస్సులు నాకు ఇలాగే ఉండాలని కోరుకుంటూనని బీజేపీ మండల అధ్యక్షులు కర్ణం ఆదిత్య అన్నారు.

## 61 జయంతి పురస్కరించుకుని ర్యాలీ




సంగారెడ్డి మేజర్ న్యూస్ : సంగారెడ్డిలో స్వామి వివేకానంద జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్వామి వివేకానంద 161 జయంతి పురస్కరించుకుని తెలంగాణ యువజన సంఘాల సమితి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కూన వేణు ఆధ్వర్యంలో పాత బస్టాండ్ అంబేద్కర్ విగ్రహం నుండి ఐబీ వద్ద స్వామి వివేకానంద విగ్రహం వరకు విద్యార్థుల కళాకారులతో ఆటపాటలతో ర్యాలీ నిర్వహించారు. స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కూనవేణుతో పాటు టౌన్ సీఐ రమేష్, రాయల్ కళాశాల డైరెక్టర్ కృపానిధి, మంద భాస్కర్ రెడ్డి, జగదీశ్వర్, సంయుక్త పాఠశాల ప్రతినిధి రామకృష్ణ, దివ్యాంగుల సంఘం అధ్యక్షులు జుబేదా బేగం ఆశన్న గౌడ్, ఖలీం ధర్మరాజు, విద్యార్థులు యువకులు పాల్గొన్నారు.

## నేటినుండి సీజీఆర్ టోర్నమెంట్ ప్రారంభం

### ఏర్పాట్లను పూర్తి చేసిన ట్రస్ట్ సభ్యులు



గుమ్మడిదల మేజర్ న్యూస్:స్వామి వివేకానంద జయంతి పురస్కరించుకొని సిజిఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గుమ్మడిదల మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో నిర్వహించనున్న ఓపెన్ టు ఆల్ క్రీడా పోటీలకు ట్రస్ట్ సభ్యులు ఏర్పాట్లను పూర్తి చేశారు. రాత్రి సమయాల్లో ఐమాక్స్ లైట్ల ప్రత్యేక ఏర్పాట్ల మధ్య కబడి, వాలీబాల్ పోటీలను నిర్వహించేందుకు ప్రాథమిక పాఠశాల మైదానాన్ని పూర్తి హంగులతో సిద్ధం చేశారు.ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ చిమ్ముల గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ.. గ్రామాల్లోని క్రీడాకారులను గుర్తించేందుకు ఈ పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దూర ప్రాంతాల నుండి వచ్చే క్రీడాకారులకు భోజన ఏర్పాట్లను కూడా చేసినట్లు తెలిపారు. పోటీలో గెలుపొందిన విజేతలకు నగదు బహుమతులను అందజేయను ఉన్నట్లు అన్నారు. క్రీడాకారులకు అన్ని రకాల వసతులను కల్పించినట్లు తెలిపారు.